క్లబ్ అధ్యక్షులు An. కొమ్మూరి రాజ్యలక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి శ్రావణమాసం మొదటి రోజు సందర్భంగా భవానిపురం పున్నమి ఘాట్ ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకుని అక్కడ ఉన్న గోశాలకు వెళ్ళి గోమాతకు గో గ్రాసము అరటి పండ్లు తినిపించారు .









వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An.కొమ్మూరి రాజ్యలక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి కనకదుర్గమ్మ గుడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకునీ అక్కడున్న గోశాలలో గో సేవ చేసారు.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్

వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య సేవా కార్యక్రమాలు











వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య క్లబ్ ప్రెసిడెంట్ An. కృష్ణ కుమారి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి సెక్రటరీ, ట్రెజరర్ మరియు క్లబ్ సభ్యులు కలిసి ఫ్రెండ్షిప్ డే సందర్భంగా వేడుకలు నిర్వహించుకుని అనంతరం క్లీనింగ్ స్టాఫ్ కి తినుబండారాలు అందజేశారు.







క్లబ్ ప్రెసిడెంట్ An. K.V.N. కృష్ణకుమారి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి అయోధ్య గోశాల నందు గో సేవ చేశారు. అనంతరం గోశాల సిబ్బందికి అల్పాహారమును అందజేశారు. దాత An. S. శ్రీదేవి. ఈ కార్యక్రమాలలో DG An. సిల్వర్ *VJF S. శ్రీదేవి మరియు జాగృతి సభ్యులు పాల్గొన్నారు.

వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య DG An సింహాద్రి శ్రీదేవి మరియు ట్రెజరర్ An. కృష్ణకుమారి కలిసి గోమాత మరియు తులసి పూజ చేశారు అనంతరం గోమాతకు దాణా సమర్పించారు






DG An. సింహాద్రి శ్రీదేవి ఆధ్వర్యంలో ట్రెజరర్ An.కృష్ణకుమారి అయోధ్యలో గోపోషణ మరియు గోశాలకు 516 రూపాయలు మరియు గోవుకు దాణా సమర్పణ చేశారు




క్లబ్ ప్రెసిడెంట్ An. K.V.N. కృష్ణకుమారి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు గవర్నర్ గోల్డెన్*VJFAn.పొట్టి ముత్యపు ప్రభకర్రావు మరియు సభ్యులు కలిసి An. లలిత రాణి గారి ఇంట్లో సుందర కాండ పారాయణ నిర్వహించుకొని తదుపరి గవర్నర్ An.పొట్టిముత్యపు ప్రభకర్రావు చేతులమీదుగా లాంగ్ నోట్ బుక్స్ అందుకున్నారు . An.సింహాద్రీ శ్రీదేవి ఆభరణాల దాతగా వ్యవహరించారు.

వాసవి జాగృతి క్లబ్ అయోధ్య రామయ్య సేవా కార్యక్రమాలు





క్లబ్ సభ్యుల గృహము నందు శ్రావణమాసం సందర్భంగా సౌందర్య లహరి మరియు హనుమాన్ పారాయణం చేసి తదుపరి గోసేవా నిర్వహించారు. ప్రోగ్రామ్ స్పాన్సర్: మహంకాళి రాఘవేంద్ర కుమార్ మరియు సత్య లక్ష్మీ దంపతులు.







క్లబ్ ప్రెసిడెంట్ An. కృష్ణ కుమారి మరియు సభ్యులు కలిసి శ్రావణ ఒక భక్తురాలు ఇంట్లో భజన చేశారు అనంతరం భక్తులకు అల్పాహారం మరియు భోజనాలు పెట్టారు. అనంతరం సేవా కార్యక్రమం భాగంలో శ్రీ విజయేశ్వర స్వామి వారి గుడి వద్ద భోజనం ప్యాకెట్లు పంచిపెట్టారు.







క్లబ్ సభ్యుల గృహము నందు శ్రావణ మంగళవారం సందర్భంగా భజన కార్యక్రమం నిర్వహించుకుని అమ్మవార్లకు పంచాలోహం రూపులు అందించారు అనంతరం గో సేవా కార్యక్రమం నిర్వహించుకున్నారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి సేవా కార్యక్రమాలు






వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. K.నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి బాటసారులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం ఫ్రెండ్షిప్ డే సందర్భంగా వేడుకలు నిర్వహించారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి గో సేవ చేశారు



వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. K.నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి గో సేవ చేశారు.

క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఒక భక్తురాలు ఇంట్లో వరలక్ష్మి వ్రతం మరియు వైభవలక్ష్మి పూజ చేసుకొని, తదుపరి దంపతులకు బట్టలు మరియు తాంబూలం ఇచ్చారు.



వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి సేవా కార్యక్రమాలు





క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి ఇస్కాన్ టెంపుల్ లో జగన్నాథ స్వామిని శివాలయంలో శివలింగం కి అభిషేకం చేసి దర్శనం చేసుకొన్నారు. శ్రీ మహాలక్ష్మి సాధన, శ్రీ లలితా సహస్రనామం, మణిద్వీప వర్ణన మరియు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం గోమాతకు పూజ చేసి గో సేవ నిర్వహించారు.




వాసవి జాగృతి శ్రీ వరలక్ష్మి క్లబ్, క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి శ్రావణ శనివారం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గానామృతం చేసుకురు. భక్తురాలకు బట్టలు పెట్టి తాంబూలం ఇచ్చారు తదుపరి క్లబ్ మీటింగ్ నిర్వహించుకున్నారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి మరియు సభ్యులు కలిసి శ్రావణ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఒక భక్తుడు ఇంట్లో గానామృతం మరియు లలితా సహస్రనామ పారాయణం చేసుకుని భోజనాలు పెట్టుకున్నారు అనంతరం పసుపు, కుంకుమ మరియు తాంబూలం ఇచ్చారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి సేవా కార్యక్రమాలు





క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి మహాలక్ష్మి సాధన, లలితా సహస్రనామం, మణిద్వీప మహాలక్ష్మి సాధన మరియు హనుమాన్ చాలీసా పారాయణం చేసుకున్నారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి సాధన, లలితా సహస్రనామం, మణిద్వీప మహాలక్ష్మి సాధన, లలితా సహస్రనామం మణిద్వీప వర్ణన మరియ హనుమాన్ చాలీసా పారాయణం చేసుకున్నారు.




క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి An. వెంకట సత్యనారాయణ ఇంట్లో పూజ నిర్వహించుకుని లలితా సహస్రనామం, మణిద్వీప వర్ణన, హనుమాన్ చాలీసా మరియు సాయిబాబా చాలీసా పారాయణం చేసుకున్నారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి సేవా కార్యక్రమాలు






క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి భవానిపురం కోళ్ల ఫారం రోడ్ లో ఒక భక్తుడు ఇంట్లో శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతం కార్యక్రమాన్ని నిర్వహించారు.










క్లబ్ ప్రెసిడెంట్ An. K. నాగ వెంకట లక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి వాసవి అమ్మవారి పూజ, గోపయ్య స్వామి సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లికి పూజ చేసుకోని ముత్తయిదువులకి తాంబూలాలు ఇవ్వడం జరిగింది రాఖి పౌర్ణమి సందర్భంగా తమ్ముళ్ళకి రాఖీ కట్టడం జరిగింది.

కొబ్బరి నూనె యొక్క ఆరోగ్య ప్రయోజనాలు



స్వచ్ఛమైన కొబ్బరి నూనెతో చిన్న చిన్న చిట్కాలు పాటించి చర్మాన్ని, శిరోజాలను సంరక్షించుకోవచ్చు.

* అరచేతిలో కొద్దిగా కొబ్బరి నూనెను తీసుకుని రెండో అర చేత్తో వేగంగా రుద్ది ఆపై మాడు నుంచి శిరోజాల చివరి వరకు అప్లయ్ చేయాలి. ఇలా తలంతా పట్టించి అరగంట తరువాత తలస్నానం చేస్తే శిరోజాలు మృదువుగా మెరుస్తాయి.

* తరచూ ముఖ చర్మం పొడిబారుతుంటే రెండు చుక్కల కొబ్బరి నూనెను మాయిశ్చరైజర్లా ఉపయోగించవచ్చు.


* చెంచా కొబ్బరి నూనెలో పావు చెంచా చక్కెర కలిపి పెదవులపై స్క్రబ్లా వాడితే మృత కణాలు తొలగి పోతాయి. రక్తప్రసరణ పెరిగి, తేమ నిండి పెదవులు ఛాయగా మారుతాయి.

* స్నానం చేసిన వెంటనే మోచేతులు, మోకాళ్లు, పాదాల మీద కొద్దిగా కొబ్బరి నూనె రాసుకుంటే వాటిమీద పేరుకున్న నలుపుదనం తొలగిపోతుంది.

* పాదాల మడమలు పొడిబారి లోతుగా పగిలినప్పుడు గోరువెచ్చగా వేడిచేసిన కొబ్బరి నూనె రాసి సాక్స్ వేసుకుంటే మంచి ప్రయోజనం కనిపిస్తుంది.

* మేకప్ తొలగించేందుకు కొబ్బరి నూనెలో ముంచిన దూదితో ముఖాన్ని నెమ్మదిగా రుద్ది ఆపైని క్లెన్సర్తో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

అరటిపండు యొక్క ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా



విటమిన్లు, ఖనిజాలు, పీచు, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే అరటిపండును రోజుకు ఒకటి చొప్పున తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో చూద్దాం...

* అరటిపండులో ఉండే రెసిస్టెంట్ స్టార్చ్, కడుపులోకి చేరగానే జెల్ మాదిరిగా మారి పీచు కలిసి రక్తంలో చక్కెర త్వరగా కలవకుండా నిరోధిస్తాయి. కాబట్టి నీరసంగా అనిపించినప్పుడు అరటిపండును తింటే రక్తంలో చక్కెర సమతుల్యత దెబ్బతినకుండా శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది.

* అరటిపండులోని ప్రీ బయోటిక్ గుణాలు జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధికి తోడ్పడతాయి. దీనిలో ఉండే పెక్టిన్ మలబద్ధకాన్ని నివారిస్తుంది, జీర్ణ నాళాన్ని శుభ్రం చేస్తుంది.

* అరటిపండులో కార్బోహైడ్రేట్లు అధికం. అందుకే దీన్ని తిన్న తర్వాత చాలాసేపటి వరకు ఆకలి అనిపించదు. ఇతర చిరుతిళ్లవైపు మనసు మళ్లదు.

* దీనివల్ల క్రమంగా శరీర బరువు అదుపులోకి వస్తుంది.

* దీనిలోని పొటాషియం, మెగ్నీషియం కలిసి రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి, గుండె జబ్బులను నివారిస్తాయి మరియు మూత్రపిండాల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి.

* అరటిపండ్లలోని ఫ్లేవనాయిడ్లు, అమైనో ఆమ్లాలు ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని కాపాడతాయి. దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తాయి.

30 తర్వాత వీటిని తీసుకోవడం వలన ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా



హార్మోన్లలో హెచ్చుతగ్గులు తలెత్తకుండా ఉండాలన్నా, ఎముకలు దృఢంగా ఉండాలన్నా, పేగుల ఆరోగ్యం బేషుగ్గా ఉండాలన్నా, శక్తి సన్నగిల్లకుండా ఉండాలన్నా 30 ఏళ్ల నుంచి కొన్ని ప్రత్యేకమైన పోషకాల మీద దృష్టి పెట్టాలి. అవేంటంటే...

హార్మోన్లు: హార్మోన్లు హెచ్చుతగ్గులకు లోనవకుండా ఉండడం కోసం, అవకాడో, వాల్‌నట్స్, గుమ్మడి విత్తనాలు, ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్, బాదం, ఉసిరి తరచూ తింటూ ఉండాలి. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, ఖనిజ లవణాలు శరీరం శక్తిని ఖర్చు చేసే వేగాన్ని స్థిరంగా ఉంచడంతో పాటు హార్మోన్లు హెచ్చుతగ్గులకు లోనవకుండా నివారిస్తాయి.

పేగులు: పేగుల్లో మంచి బాక్టీరియా వృద్ధి చెంది, పేగుల ఆరోగ్యం మెరుగ్గా ఉండడం కోసం, చిలకడ దుంపలు, యాపిల్, సెనగలు, పెరుగు, కివి, ఓట్స్ తీసుకుంటూ ఉండాలి. వీటిలో పీచు సమృద్ధిగా దొరుకుతుంది. పులిసిన పదార్థాలతో పేగులోని మైక్రోబియం ఆరోగ్యంగా ఉంటుంది.

ఎముకలు: రాగి, పెరుగు, మెంతులు, ఆకుకూరలు, బ్రొకోలి, నువ్వులు, నారింజ తరచూ తింటూ ఉండాలి. వీటిలోని కాల్షియం, విటమిన్ కె, మెగ్నీషియంలు ఎముకలను బలపరుస్తాయి.

శక్తి: అరటిపండు, పుచ్చ, స్ట్రాబెర్రీస్, పుట్టగొడుగులు, రాజ్‌మా, కొబ్బరినీళ్లలో పిండిపదార్థాలు, ఎలక్ట్రోలైట్లు, ప్రొటీన్, సూక్ష్మపోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తి క్షీణించిపోకుండా రోజంతా నిలకడగా కొనసాగడానికి తోడ్పడతాయి.

ప్రొటీన్: గుడ్డు, పన్నీర్, పెరుగు, పప్పు, రాజ్‌మా, సెనగలు, చేపలు, చికెన్, టోఫులో ప్రొటీన్ సమృద్ధిగా ఉంటుంది. కండరపుష్టికి, పరిపూర్ణ ఆరోగ్యానికి ప్రొటీన్ అత్యవసరం. కాబట్టి ప్రతి భోజనంలో సరిపడా ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి.

CLUB SUPPLIES




























VJF Pins



Fridge Magnet & Paper weight

వివరాలు కావలసిన వారు సంప్రదించగలరు:

Vasavi Jagruti International, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599, 9281044599

వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ సేవా కార్యక్రమాలు







వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి డిప్యూటీ గవర్నర్ ఆత్మీయ పర్యటన కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో DG An. T.Vవెంకటలక్ష్మి చేతుల మీదగా శ్రీ వాసవి అమ్మవారి ఆలయం నందు లలితా పారాయణం, అమ్మవారికి పసుపు కుంకుమల సమర్పణ,విద్యార్థులకు వాగ్దేవి నోట్ బుక్స్ పంపిణీ, గుప్పెడు బియ్యం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఫ్రెండ్షిప్ డే సందర్భంగా క్లబ్ సభ్యుల సంవత్సరం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ZC An. సిల్వర్ *VJF T. రాధా గుప్తా మరియు సభ్యులు పాల్గొన్నారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత, సెక్రటరీ, ట్రెజరర్ మరియు క్లబ్ సభ్యులు కలిసి డిస్ట్రిక్ట్ V001J గవర్నర్ An. గోల్డెన్ *VJF P.ప్రభాకరరావు చేతుల మీదుగా క్లబ్ సభ్యులకు వాగ్దేవి నోట్ బుక్స్ ను అందజేశారు. అనంతరం ఇంద్రకీలాద్రి నందు దుర్గమ్మ భక్తులకు అలసందల గుగ్గిళ్ళ ప్రసాదాన్ని పంచిపెట్టారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ సేవా కార్యక్రమాలు




వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత, సెక్రటరీ, ట్రెజరర్ మరియు క్లబ్ సభ్యులు కలిసి గో సేవ చేశారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. K. హేమలత, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి ఫ్రెండ్షిప్ డే సందర్భంగా క్లబ్ సభ్యులతో కలిసి కేక్ కటింగ్ చేసుకొని అనంతరం బాటసారులకు తినుబండారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ZC An. సిల్వర్ *VJF T. రాధా గుప్తామరియు సభ్యులు పాల్గొన్నారు





క్లబ్ ప్రెసిడెంట్ An. కుప్పా హేమలత మరియు సభ్యులు కలిసి చిరంజీవి శ్రావణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి తల్లి దండ్రుల సహకారంతో గుణదల కార్మెల్ నగర్ లోని విజయ మేరీ స్కూల్ బ్లైండ్, మానసిక వికలాంగ మరియు అనాధ పిల్లలు 160 మంది కి ఈవెనింగ్ స్నాక్స్ వేడి జిలేబి, కార్న్ ఫ్లేక్స్, అరటిపండు మరియు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేసారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ విద్యాలక్ష్మిసేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ శ్రీ విద్యాలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ An. G. నాగరాజ కుమారి మరియు క్లబ్ సభ్యులు కలిసి సాయి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.దాత An. R. అన్నపూర్ణ




క్లబ్ ప్రెసిడెంట్ An.G. నాగరాజ కుమారి మరియు క్లబ్ సభ్యులు కలిసి ZC సమక్షంలో సభ్యుల తో 6 వ క్లబ్ మీటింగ్ నిర్వహించుకున్నారు. లలితా సహస్రనామ పారాయణం, తంబోలా గేమ్ ఆడి విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. సభ్యులందరికీ స్నాక్స్ మరియు శీతల పానీయాలను అందజేశారు. యోగా టీచర్ గారి సహకారంతో యోగా నిర్వహించారు . An. రాధా గారి సహకారంతో మహిళలకు చీరలు పంపిణీ చేసారు





క్లబ్ ప్రెసిడెంట్ An. G. నాగరాజ కుమారి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి బ్రాహ్మణ వీధి లోని రాములవారి గుడి దగ్గర ఉన్న బాటసారులకు అల్పాహారం పంపిణీ చేసారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ విద్యాలక్ష్మిసేవా కార్యక్రమాలు





క్లబ్ ప్రెసిడెంట్ An. G. నాగ రాజ కుమారి మరియు వారి టీం కలిసి శ్రావణ శుక్రవారం సందర్భంగా An. రావికింది అన్నపూర్ణ ఇంటి వద్ద వరలక్ష్మి వ్రతం పూజ చేసి తదుపరి ముత్తయిదువులకు తాంబూలాలు ఇచ్చారు.




క్లబ్ ప్రెసిడెంట్ An. G. నాగరాజ కుమారి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి బ్రాహ్మణ వీధి లో An. G. నాగరాజ కుమారి ఇంటి వద్ద విష్ణు సహస్రనామ పారాయణం చేశారు అనంతరం విందు వినోదం కార్యక్రమం నిర్వహించారు.






క్లబ్ ప్రెసిడెంట్ An. G. నాగరాజ కుమారి మరియు సభ్యులు కలిసి బ్రాహ్మణ వీధి లో వారి ఇంటి వద్ద బాటసారులకు శీతల పానీయాలు పంపిణీ చేశారు. దాత An. G. నాగరాజ కుమారి

గుప్పెడు బియ్యం



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రోగ్రాం గుప్పెడు బియ్యం పథకం. ఈ పథకం ద్వారా సమాజంలో ఉన్న పేదవారికి ఆహారాన్ని అందించాలని సదుద్దేశంతో మన ముందుకు తీసుకువచ్చిన ఒక మంచి పథకం. క్లబ్ లో ఉన్నటువంటి సభ్యులందరూ ఆహారాన్ని తయారు చేసుకునే ప్రక్రియలో భాగంగా అన్నం వండుకోవడానికి బియ్యాన్ని పక్కన పెట్టుకుంటారు. అలా పక్కన పెట్టిన బియ్యం లోంచి మీకు తోచినంత ఒక గుప్పెడు (పిడికెడు) బియ్యాన్ని ఒక క్లాత్ బ్యాగ్ లో పోసి పక్కన పెట్టుకుని, ఇలా ప్రతిరోజు ఆ బ్యాగులో పోసిన బియ్యాన్ని ప్రెసిడెంట్ గారు సూచించిన నెలలో ఒక రోజు ఆ బియ్యాన్ని ఒక వృద్ధాశ్రమానికి గాని, అనాధాశ్రమానికి గాని, ఒక స్కూలుకు కానీ, హాస్టల్ కి గాని, గుడికి గాని అందరి మెంబర్స్ దగ్గర నుండి కలెక్ట్ చేసి ఒకేసారి అందించడం జరుగుతుంది.

ఇలా నెల రోజులు కలెక్ట్ చేసిన బియ్యాన్ని ఇవ్వడం ద్వారా ఆ వృద్ధాశ్రమం, అనాధాశ్రమాల్లో జరిగే అన్నదాన కార్యక్రమంలో క్లబ్బుల్లో ఉన్నటువంటి సభ్యులందరూ పాల్గొన్నట్టుగా జరుగుతుంది. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అన్న పెద్దవారి సూచనలను పాటిస్తూ మనకు సంతృప్తి కలిగే ఈ మహత్తర కార్యక్రమానికి క్లబ్స్ లో ఉన్నటువంటి ప్రతి సభ్యుడు క్లబ్ అధ్యక్షునికి సహకరించి ఈ గుప్పెడు బియ్యం కార్యక్రమంలో పాలుపంచుకోవాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్

అన్ని జిల్లాల్లోని క్లబ్స్ యొక్క గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు
క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి ఐసీసీ ఆఫీసర్ మరియు సహకారి చైర్మన్ An. S. చెంచయ్య పుట్టినరోజు సందర్భంగా సంజీవని ఆశ్రమం నందు గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో భాగంగా 25 కేజీల బియ్యం బస్తాను అందజేశారు. దాత ఐసీసీ ఆఫీసర్ An. S. చెంచయ్య అనంతరం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఐసీసీ ఆఫీసర్ An.B. వెంకటేశ్వర్లు మరియు సభ్యులు పాల్గొన్నారు.



వాసవి జాగృతి క్లబ్ నవనంది నంద్యాల క్లబ్ ప్రెసిడెంట్ An.M.సత్యనారాయణ, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి గుప్పెడు బియ్యము కార్యక్రమము సమతా భవన్ నందు నిర్వహించుకున్నారు.

వాసవి జాగృతి క్లబ్ విశాఖ పరివార్
క్లబ్ ప్రెసిడెంట్ An. A. రాగ దీపిక, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా గుప్పెడు బియ్యం కార్యక్రమం లో భాగంగా 25 kg బియ్యం అందచేశారు.



వాసవి జాగృతి ఇంటర్నేషనల్

అన్ని జిల్లాల్లోని క్లబ్స్ యొక్క గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమాలు



వాసవి జాగృతి క్లబ్ శ్రీ వైభవలక్ష్మి మచిలీపట్నం క్లబ్ ప్రెసిడెంట్ An.M.సౌభాగ్య లక్ష్మి దుర్గారాణి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు క్లబ్ సభ్యులు కలిసి బుట్టాయిపేట దత్త ఆశ్రమంలో దత్తాత్రేయునికి అమావాస్య సందర్భంగా 15 కేజీలు బియ్యం సమర్పించడం అయినది.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి విజయవాడ క్లబ్ ప్రెసిడెంట్ An. కొమ్మూరి రాజ్యలక్ష్మి, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా గుప్పెడు బియ్యం కార్యక్రమం లో భాగంగా శ్రీ వీర బాబు స్వామి గుడికి వెళ్లి దర్శనం చేసుకుని, అక్కడ ఉన్న పంతులు గారికి 15 కేజీల బియ్యము, నిత్యవసర సరుకులు - కందిపప్పు, ఉప్పు, చింతపండు, పంచదార, బొంబాయి రవ్వ, పేస్టు,సబ్బు, మరియు నూనె ప్యాకెట్టు అందచేశారు.





వాసవి జాగృతి క్లబ్ గుడివాడ క్లబ్ ప్రెసిడెంట్ An. S. వెంకట ప్రసాద్, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి సాయిబాబా మందిరానికి 26 కేజీల బియ్యం బస్తా వితరణ ఈ కార్యక్రమానికి అతిథిలుగా, DPO's An.S. బబిత మరియు An. గాదె మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్®©


















































వాసవి జాగృతి క్లబ్ గిద్దలూరు మిత్రమండలి సేవా కార్యక్రమాలు







వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు క్లబ్ అధ్యక్షులు An. N. వంశీకృష్ణ, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి గో సేవలో భాగంగా ఆకుకూరలు, బెల్లము, దోసకాయలు, టమోటాలు, కిరా దోసకాయలు గోవులకు ఆహారంగా అందచేశారు. ఈ కార్యక్రమానికి ఐసిసి ఆఫీసర్స్ An. S.చెంచయ్య, An. B. వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ An.S. నాగేశ్వరరావు, ZC An. శివపురం హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ, సెక్రటరీ, ట్రెజరర్ మరియు సభ్యులు కలిసి గిద్దలూరు పురపాలక శాఖ గ్రంథాలయం నందు జాతీయ జెండా రూపకర్త అమరజీవి పింగళి వెంకయ్య గారు జయంతి సందర్భంగా వేడుకలలో పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు V005J ప్రెసిడెంట్ ఆర్యన్ నాదెళ్ల వంశీకృష్ణ గో సేవ కార్యక్రమం గాను గోవుకు గేనుసుగడ్డలు మరియు కూరగాయలను పెట్టారు.

వాసవి జాగృతి క్లబ్ గిద్దలూరు మిత్రమండలి సేవా కార్యక్రమాలు





క్లబ్ ప్రెసిడెంట్ An.N. వంశీకృష్ణ మరియు వారి శ్రీమతి సంధ్య కలిసి శ్రావణ మాసం సందర్భంగా ఇంటి వద్దకువచ్చిన మహిళలకు వస్త్రాలు సమర్పించారు. దాత : An. నాదెళ్ళ సంధ్య





క్లబ్ ప్రెసిడెంట్ An.N. వంశీకృష్ణ మరియు సభ్యులు కలిసి గిద్దలూరు పురపాలక సంఘ పరిధిలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయోద్యమకారుడు పాతూరి నాగభూషణం గారి 120వ జయంతి చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దాత : An.N. వంశీ కృష్ణ





క్లబ్ ప్రెసిడెంట్ An. N. వంశీకృష్ణ మరియు సభ్యులు కలిసి గ్రంథాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలను వేశారు అనంతరం విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు.



వాసవి వ్యాపార వికాస్




ట్రైనింగ్స్ & కౌన్సెలింగ్















వాసవి జాగృతి ఇంటర్నేషనల్

STATUES


















విగ్రహాలు కావలసిన వారు సంప్రదించగలరు:

Vasavi Jagruti International, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599, 9281044599

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర



ఓం: కళ్యాణ గుణ సంపన్న కరుణారస వాహినీం|
గౌరీ కాత్యాయనీం వందే కన్యకా పరమేశ్వరీం||

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగర్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వ పావని, పరాశక్తీం, నమస్తే ప్రసంభత్యే, శ్రీ మాత్రే నమో నమః

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాధ విన్నవారికి, చదివిన వారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యొక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాధే కాదు కుల గౌరవాన్ని కాపాడటానికి అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తల పగిలి చనిపోయేటట్లు చేసిన మహిమ ప్రధాయిని.



భారతావనిలోని నైమిశారణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేశారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు "ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకొని పుణ్యాలమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారీ జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియజేయమని" కోరారు. మునుల ప్రార్థనను మన్నించి సౌనిక మహర్షి ఇలా చెప్పసాగారు.


"ఓ బ్రహ్మకుమారులారా , మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి" అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాస వాసులై, నిష్ఠాగరిష్ఠులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివసిస్తున్న వైశ్య మునులలో శంభుశ్రేష్ఠి అనే వైశ్య రత్నానికిమణివలే వెలిగే ఒక పుత్రిక కలదు.

ఆమె పేరు దేవకీ. అందాల ఆ కన్యకామణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలుదేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు ఆమె అందాన్ని చూచి ఆ కన్యను పెండ్లాడతానని ఆమె తండ్రి శంభుశ్రేష్టిని కోరాడు. మధ్యంతరుడు ఎంత గొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్దేశ్యం మార్చుకోమని పలికాడు.శంభుశ్రేష్ఠి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు మరిచి నా కోరిక మన్నించక విరహోగ్నిలో నన్ను మ్రగునట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్నా శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనరహితుడవై శపించిన నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యను గాంచి విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠుడు శపించాడు.



అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు, సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమీ తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుభేరుని ప్రశ్నించగా అప్పుడు కుబేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు పుణ్యకార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవ దేవుడు పార్వతీదేవి ఆలోచించి వైశ్య పుంగవులు తిరిగి భూలోకంలో నివసించే ఏర్పాటు చేయమని కుబేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా భూలోకంలో అష్టైశ్వర్యాలు దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు అంత శివుని ఆనతి విన్నా ఆ వైశ్య పుంగవులు పరమేశ్వర మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్మల్ని వెళ్లిపోమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్థించారు.

అప్పుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో 714 గోత్రముల గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా పట్టణాన్ని ఏర్పరిచి అక్కడ నివసించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు 714 గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లి కుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్ఠి, ఆయన భార్య పతివ్రత శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక చింతిస్తూ ఉన్నారు.





ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పని లేదు. సాక్షాత్తు ఆ జగదీశ్వరి మీ ఇంట జన్మనిస్తుంది కాని శ్రీమన్నారాయణుని పుత్రునిగా పొందడానికి దశరథ మహారాజు పుత్రి కామేష్టి యాగం చేశారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ కోరిక ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్టి యాగాన్ని చేశారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న దంపతులకు క్రీస్తు పూర్వం 2617 సంవత్సరం వైశాఖ మాసం మాఘశుద్ధ దశమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వాభరణ భూషితయే, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందుతున్న ఆ పుత్రికను చూసి వారు జన్మజాతక చక్రాన్ని, జన్మ నక్షత్రాన్ని చూసి బాలునకి విరుపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. వాసవి ముద్దుల గుమ్మగా అందచందాల యువరాణిగా చూపులకు కనులుపర్వంగా ఎదిగింది.

కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహం చేయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యానవనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలో కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆత్రుత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించమని కోరారు.




మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజును చూడాలని ప్రజలు వీధుల యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజుగారు కుసుమ శ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు.

ఆ సాయం సమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగల సాగిన ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడుని సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళస్వరూపిణి ఎవరు వివాహితయా.. లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. రాజు గారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియజేశారు.

విష్ణువర్ధనుని హృదయ పలకంపై ఆమె రూపం చెదరడం లేదు ఆమెను మోహించిన వాడై ఆ కన్యను పొందాలని నిశ్చయంతో ఉన్నాడు రాజు గారి అభీష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతో నైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని పలికాడు. మరునాడు కుసుమశ్రిష్టిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం కన్యక అంగీకారం తెలుసుకొని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు.



అదేవిధంగా కుసుమ శ్రేష్ఠి తన బంధువులను ప్రముఖులలో సమావేశపరిచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైన కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్య సమేతంగా రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనడానికి ఉపాయం ఆలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు. విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారీ కుల గురువైన భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకొని పరిస్థితిని చర్చించుకున్నారు. 612 గోత్రికులు రాజు కోరికను మన్నించిన పర్లేదు అని అన్నారు. కాని 102 గోత్రికులు వర్ణ సంకరణానికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజు గారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై, వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి 612 గోత్రాల వారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అప్పుడు భాస్కరాచార్యులవారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని కోరారు.



వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామ మోహితుడైన మహారాజు కోరికను మన్నించను, పెద్దలు అనుమతిస్తే అగ్ని ప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న 612 గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతోపాటు అగ్ని ప్రవేశం చేస్తున్న ఈ 102 గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది. దుఃఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింప చేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనంతో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై 103 అగ్ని గుండాల సిద్ధం చేయబడ్డాయి.



కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్థించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ 102 గోత్రాల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త వెన్నంటేనే తల పగిలి చనిపోవు గాక అని శపించింది.



అంతేకాక ఈ 102 గోత్రాలు వారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లుతూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండుగా ధర్మ రక్షణార్థియై క్రీస్తుపూర్వం 2628వ సంవత్సరం మాఘశుద్ధ విదయ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టుకొని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మసంస్థాపనార్థం అగ్ని దీప్తియే వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.





వ్యాసకర్త:
An. VJF* తిరివీధి వరలక్ష్మి
VJI ఫస్ట్ లేడి